క్లుప్తంగా

మున్నేటి వరదను పరిశీలించిన మంత్రి



ప్రకాష్‌నగర్ వంతెన పైనుంచి పరిశీలిస్తున్న తుమ్మల

ఖమ్మంఅర్బన్: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మున్నేటికి వరద ప్రవాహం పెరుగుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ప్రకాశ్‌నగర్ వంతెన పైనుంచి మున్నేటి వరదను పరిశీలించారు. అక్కడి నుంచి కలెక్టర్ అనుదీప్, ఇతర అధికారులతో ఫోన్‌లో మాట్లాడి మున్నేటి పరీవాహక ప్రాంత ప్రజలకు అప్రమత్తం చేయాలని, వరద పెరిగితే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధం కావాలని సూచించారు. సమీప జిల్లాల్లో వర్షపాతం వివరాలు ఆరా తీస్తూ ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

కాల్వొడ్డు వద్ద కమిషనర్ అభిషేక్ అగస్త్య..

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని మున్నేటి వరద ప్రవాహాన్ని మున్సిపల్ కమిషనర్ అభిషేక అగస్త్య పరిశీలించారు. ఖమ్మం జిల్లాతో పాటు మున్నేరు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యాన మున్నేరుకు వరద వస్తుండడం, మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కమిషనర్ మున్సిపల్ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. నేరుగా కాల్వొడ్డుకు చేరుకొని వరద ప్రవాహాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న నాయకులు

రఘునాథపాలెం: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకోగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసుతో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా సాయం మంజూరైంది. ఈ సందర్భంగా కోయచలక, చిమ్మపూడిలో లబ్ధిదారులకు నాయకులు చెరుకూరి పూర్ణచందర్‌రావు, జోనబోయిన పాపయ్య గురువారం చెక్కులు అందజేశారు. నాయకులు వాంకుడోత్ దీపక్ నాయక్, చెరుకూరి సీతారాములు, మేళ్లచెరువు రాంప్రసాద్, మాదంశెట్టి హన్మంతరావు, మాదంశెట్టి సీతారాములు, అమరం అప్పారావు, మాదాసు వెంకటేశ్వర్లు, యేసు, శేషయ్య, నర్సిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, భద్రారెడ్డి పాల్గొన్నారు.

‘తాండ్ర’ జన్మదిన వేడుకలు

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ నాయకుడు తాండ్ర వినోదరావు జన్మదిన వేడుకలను గురువారం ఖమ్మంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేయగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, నాయకులు గెంటెల విద్యాసాగర్, విజయరెడ్డి, వెంకటనారాయణ, కిరణ్, వెంకటేశ్వర్లు, మార్తి వీరభద్రప్రసాద్, అచంటి కోటేశ్వరరావు, ప్రభాకర్, ఏలూరు నాగేశ్వరరావు, సంతోష్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	హరిహర వీరమల్లు
వినోద	హరిహర వీరమల్లు, ది ఫెంటాస్టిక్ ఫోర్
సాయిరాం	జూనియర్
ఆదిత్య	హరిహరవీరమల్లు, జూనియర్
శ్రీనివాస	హరిహరవీరమల్లు, సైయారా

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	44	బచ్చలికూర	4
వంకాయ	20		20
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	80		20
కాకర	30	చుక్కకూర	3
బోడ కాకర	160		20
బీర	40	తోటకూర	4
దొండ	20		20
పొట్లకాయ	36	గోంగూర	4
చిక్కుడు	46		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	45	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		30
చామగడ్డ	30	పుదీన	1
క్యారెట్	48		20
క్యాప్సికం	80	-ఖమ్మం వ్యవసాయం	

స్వగృహమస్తు..



స్లాబ్ వరకు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లు

సాకారమవుతున్న పేదల సొంతింటి కల..

- కామేపల్లిలో చివరి దశకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు
- విడత వారీగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ
- పైలట్ ప్రాజెక్ట్‌గా పొన్నేకల్ ఎంపిక
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

కామేపల్లి: ప్రతీ కుటుంబానికి సొంతిల్లు ఉండాలనేది ఒక కల. ప్రస్తుత పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు సొంతింటి నిర్మాణం తలకు మించిన భారమనే చెప్పొచ్చు. ఈనేపథ్యాన రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి పేదోని కలను సాకారం చేసేలా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకంలో భాగంగా రూ.5 లక్షలతో అర్హులకు ఇళ్లు మంజూరు చేసింది. దీంతో సొంతింటి కల నెరవేరుతున్న వేళ లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రెండో విడతలో 473 ఇళ్లు..

మొదటి విడతలో పైలట్ ప్రాజెక్టులో ఎంపికైనా పొన్నేకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ముమ్మరంగా సాగుతోంది. ప్రభుత్వం కూడా బిల్లులు దాదాపుగా జమ చేసింది. రెండో విడతలో మండల వ్యాప్తంగా మరో 473 మంది లబ్ధిదారులను గుర్తించి ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా పంపిణీ చేయగా.. వారు కూడా నిర్మాణ పనులు ప్రారంభించారు. మరికొన్ని గ్రామాల్లో నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలని నిరుపేదలు కోరుతున్నారు.

పైలట్ ప్రాజెక్ట్‌గా పొన్నేకల్..



ఇంటి నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులు

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో మండలంలోని పొన్నేకల్ జీపీని ఎంపిక చేసింది. దీంతో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి 59 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా వారు ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఇప్పటి వరకు 10 ఇళ్లు స్లాబ్ వరకు చేరుకోగా వీరి ఖాతాలో రూ.4 లక్షలు మంజూరయ్యాయి. అలాగే స్లాబ్ లెవల్ వరకు పూర్తయిన 12 మందికి రూ.2 లక్షలు, బేస్‌మెంట్ లెవల్ వరకు పూర్తయిన 18 మందికి రూ.లక్ష చొప్పున వారివారి ఖాతాలో జమైనట్లు అధికారులు చెబుతున్నారు. మిగిలినవి కూడా నిర్మాణం మొదలుపెట్టారు.

మో‘డల్’ నిర్మాణాలు..

లబ్ధిదారులకు ఓ అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ మోడల్ ఇళ్ల నిర్మాణాలను చేపట్టింది. ఇందులో భాగంగా కామేపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేపట్టగా.. పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇతర ఇందిరమ్మ ఇళ్లు పూర్తికావొస్తున్నా.. మోడల్ ఇల్లు నేటికి స్లాబ్ లెవల్ వరకే చేరుకుంది. ఇంకా ఎప్పటికి పూర్తవుతుందోనని స్థానికులు అనుకుంటున్నారు.



కొనసాగుతున్న సమూనా ఇంటి పనులు

పదేళ్లుగా ఎదురుచూశాం..



ఇళ్లు లేక గత పదేళ్లుగా ఎదురుచూశాం కానీ గత ప్రభుత్వం సహకారం అందించకపోవడంతో ఇంటి నిర్మాణం చేపట్టలేదు. రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద మా గ్రామాన్ని ఎంపిక చేయగా.. ఇంటి నిర్మాణ పనులు చేపట్టాం. స్లాబ్ పూర్తి కాగా ప్రభుత్వం ఇటీవల రూ.4 లక్షలు మంజూరు చేసింది. దీంతో నా సొంతింటి కల నెరవేరింది.

– గుంపుల అచ్చమ్మ, పొన్నేకల్

సంతోషంగా ఉంది..



ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం మేము ఇంటి నిర్మాణం చేపట్టగా.. అధికారులు ఆన్‌లైన్ చేశారు. దీంతో ప్రభుత్వం నా బ్యాంకు ఖాతాలో నగదు జమ చేసింది. ప్రభుత్వ సాయంతోనే నా సొంతింటి కల నెరవేరింది. ప్రభుత్వ సహకారం మరువలేనిది, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటా.

– ఏపూరి బుచ్చమ్మ, పొన్నేకల్

539 ఇళ్లు మంజూరు..



పైలెట్ ప్రాజెక్టు కింద పొన్నేకల్ గ్రామాన్ని ఎంపిక చేసి 59 ఇళ్లను మంజూరు చేసింది. వీటితో పాటు మరో 473 ఇళ్లు మంజూరైనవి. ఇటీవల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు కూడా అందించాం. ఇప్పటికే చాలామంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ముమ్మరంగా నిర్మాణ పనులను చేపడుతున్నారు.

– గింజల నరసింహారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

అమెరికాతో ఒప్పందాలు దేశానికే ముప్పు



సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

కూసుమంచి: అమెరికాతో వ్యవసాయ దిగుమతులపై ఒప్పందం దేశానికే ముప్పు అని, దేశ వ్యవసాయాన్ని నాశనం చేసేందుకు ప్రధాని మోదీ ప్రభుత్వం తప్పుడు విధానాలను అవలంభిస్తోందని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు ఆరోపించారు. గురువారం కూసుమంచిలో నిర్వహించిన రైతుసంఘం మండల మహాసభలో వారు మాట్లాడారు. విదేశాలకు ఎగుమతి చేసే స్థాయిలో దేశంలో వ్యవసాయ, ఆహార ఉత్పత్తులు ఉండగా.. కార్పొరేట్ శక్తులకు తలొగ్గి అమెరికా ఉత్పత్తులను దిగుమతి చేసుకునేందుకు సిద్ధమవుతుందన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా.. జిల్లా రైతాంగానికి, ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. ఈ మహాసభలో మండల రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా ఎడవెల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, సహాయ కార్యదర్శిగా బడేటి శ్రీనివాస్, కోశాధికారిగా వెన్న ఉపేందర్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు తోటకూరి రాజశేఖర్, శీలం గురుమూర్తి, చిట్టూరి వెంకన్న, శ్రీను, గన్యా నాయక్, ప్రసాద్ పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు నష్టపరిహారం అందించాలి

కామేపల్లి: సీతారామ ప్రాజెక్టు కాల్వ నిర్మాణానికి ప్రభుత్వం మండలంలోని రైతుల నుంచి సేకరించిన 514 ఎకరాల భూమికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం మద్దులపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కామేపల్లి, ఏన్కూర్ మండలాల రైతుల సమస్యలు పరిష్కారం చేయకపోతే వ్యవసాయ, రెవెన్యూ మంత్రుల క్యాంపు కార్యాలయాలను రైతులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి శ్రీనివాసరెడ్డి, అడపా ఉపేందర్, మేడా నాగేశ్వరరావు, సైదులు, కోటేరు నరసింహారెడ్డి, అనంత రాములు, వెంకటరెడ్డి, రాజశేఖర్, కోటయ్య, రామనాథం, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

గోశాలకు వితరణ

ఖమ్మంఅర్బన్: నగరంలోని 14వ డివిజన్ గొల్లగూడెంలో ఉన్న ఓం శ్రీకృష్ణగోశాలలో పశువుల కోసం రూ.41 వేల విలువైన 45 బస్తాల ధాన్యాన్ని బైపాస్ రోడ్డులోని ప్లేవుడ్ షాప్ యజమాని మాన్సింగ్‌జీ గురువారం విరాళంగా అందించినట్లు గోశాల బాధ్యుడు కేసా హనమంతురావు తెలిపారు. ఈమేరకు గోశాల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

‘స్థానిక’ ఎన్నికలకు సిద్ధం

రఘునాథపాలెం: రాబోయేస్థానిక సంస్థల ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేయనుందని బీజేపీ జిల్లా నాయకులు ప్రభాకర్, గెంట్యాల విద్యాసాగర్ తెలిపారు. బుధవారం రఘునాథపాలెంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రజుమంలో మండల అధ్యక్షుడు గుత్తా వంశీ, జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వరరావు, కేతినేని రవి, భూక్యా బాలాజీ, ఈర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కేరళ మాజీ సీఎంకు సీపీఎం నేతల నివాళి

ఖమ్మంమామిళ్లగూడెం: కేరళ మాజీ ముఖ్యమంత్రి వీ.ఎస్.అచ్యుతానందన్ సేవలు ఆదర్శనీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన అచ్యుతానందన్ సంతాపసభలో నివాళులర్పించాక మాట్లాడారు. పరిపాలన విధానాలలో ప్రభుత్వాలకు, ప్రజా ప్రతినిధులందరికీ మార్గదర్శకంగా నిలిచిన గొప్ప పాలన మార్గదర్శకుడు అచ్యుతానందన్ అని ఆయన సేవలను కొనియాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, రమేష్, ఎం.ఎ.జబ్బార్, ఎస్.కే.వీ.ఏ.మీరా, నవీన్‌రెడ్డి, రమేష్, తిరుపతిరావు, సుబ్బారావు, ఎస్.కే.నాగుల్‌వీరా, సుదర్శన్, శ్రీనివాస్, నాగసులోచన, యర్రా రంజిత్, ఎస్.కే.బేగం, హిమాం, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ నేతలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, బాణా సంచాలు కాల్చి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్నదానం, రక్తదానం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

‘ఇందిరమ్మ’ ఇళ్ల పత్రాలు అందజేత

కామేపల్లి: మండలంలోని కొత్తలింగాల గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తెలంగాణ వ్యవసాయ రైతుల సంక్షేమ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి గురువారం అందించారు.కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, రాంరెడ్డి జగన్నాధరెడ్డి, ఇట్టా శ్రీనివాసరావు, రాములు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు..

కామేపల్లి: మండలంలోని కొత్తలింగాల గ్రామానికి చెందిన తోటకూరి సీతమ్మ జ్ఞాపకార్థం పాత లింగాల కస్తూర్బాగాంధీ బాలికల స్కూల్ విద్యార్థులకు తెలంగాణ వ్యవసాయ రైతుల సంక్షేమ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం ప్లేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, తోటకూరి ఉపేందర్, ఆలోత్ శివ తదితరులు పాల్గొన్నారు.

31లోగా దరఖాస్తు చేసుకోండి

ఖమ్మం సహకారనగర్: నగరంలోని టేకులపల్లి ఐటీఐ కళాశాలను ఏటీసీగా మార్పు చేయగా... ఎన్‌సీవీటీ ప్యాట్రన్ కింద అడ్మిషన్ల కోసం ఈ నెల 31 కల్లా దరఖాస్తు చేసుకోవాలని ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. http://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఐటీఐ ట్రేడ్‌లు ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, కోప, వెల్డర్, సోలార్ టెక్నీషియన్, ఐటటి స్మార్ట్ అగ్రికల్చర్, ఏటీసీ ట్రేడ్లు మ్యాన్‌ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోలర్ ఆఫ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, ఆర్టిజన్ యుజింగ్ అడ్వాన్స్ టూల్స్, అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సుల్లో సీట్లు కలవన్నారు.

సన్మానం..

ఖమ్మం మామిళ్లగూడెం: ఆర్టీ ఖమ్మం డిపోలో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్)గా పనిచేసి బదిలీపై భద్రాచలం వెళ్తున్న రామిశెట్టి రామయ్యను స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్, ఖమ్మం డిపో కమిటీలు గురువారం సాయంత్రం ఖమ్మం డిపోలోని అసిస్టెంట్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. రామయ్య సేవలను కొనియాడి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకుడు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, రీజియన్ అధ్యక్షుడు గుండు మాధవరావు, కార్యదర్శి పిట్టల సుధాకర్, కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు, డిపో ఉపాధ్యక్షుడు బుగ్గవిట్టి లింగమూర్తి, కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్యలతో పాటు అయోధ్య, సురేష్, దండా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా డైట్ భవన నిర్మాణం

రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా



ఎన్నెస్పీ కాలనీ పాఠశాల విద్యార్థులతో కలిసి పాఠం వింటున్న యోగితారాణా

ఖమ్మం సహకారనగర్: నిర్దిష్ట గడువులోగా డైట్ కళాశాల భవన నిర్మాణం, ఆధునీకరణ పనులు పూర్తిచేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఆదేశించారు. ఖమ్మంలోని డైట్‌లో జరుగుతున్న పనులను గురువారం ఆమె విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ ఈ.నవీన్ నికోలస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా యోగితారాణా మాట్లాడుతూ పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతతో జరిగేలా చూడాలని తెలిపారు. ఆతర్వాత నగరంలోని ఎన్నెస్పీ కాలనీ ప్రాథమిక పాఠశాలను యోగితారాణా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఐ ఆధారిత బోధనను పరిశీలించిన ఆమె నాలుగో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. మెరుగైన బోధనా పద్ధతులను అనుసరిస్తున్న ఉపాధ్యాయురాలు వలసాల ఉమను అభినందించడంతో పాటు కార్పొరేషన్ పరిధిలో 30 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న ప్రతీ ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈకార్యక్రమాల్లో విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి, జేడీఎస్ మదన్‌మోహన్, సమగ్ర శిక్షా జేడీ వెంకటనర్సమ్మ, కేజీబీవీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ హెచ్.హరీష్, మోడల్ స్కూళ్ల రాష్ట్ర ఏఎంఓ మంజరి, జీసీడీఓ శిరీష, ఈడబ్ల్యూఐడీసీ షఫీమియా, డీఈఓ ఎస్.సత్యనారాయణ, ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ, సీఎంఓ రాజశేఖర్, ఎంఈఓ శైలజాలక్ష్మి, హెచ్‌ఎం బుర్రి వెంకన్నతో పాటు జి.సురేష్, ప్రాంజలి పాఠక్, జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై వినతి

ఖమ్మం మామిళ్లగూడెం: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యాన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాకు కలెక్టరేట్‌లో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్‌లు మాట్లాడగా.. జిల్లా ఉపాధ్యక్షుడు యశ్వంత్, నాయకులు అశోక్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలని వినతి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: అసెంబ్లీ ఎన్నికల సమయాన కాంగ్రెస్ నేతలు రైతులకు ఇచ్చిన హామీలన్నీ అమలుచేయాలని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆర్థిక సమస్యలు, ఇతర కారణాలు చెబుతూ హామీలను విస్మరించడం సరికాదని పేర్కొన్నారు. ఈమేరకు కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా ద్వారా రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు చెల్లించాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, నాయకులు గల్లా సత్యనారాయణ, తాండ్ర వినోద్‌రావు మాట్లాడగా.. చావా కిరణ్, గుండా శ్రీనివాసరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఏలూరు నాగేశ్వరరావు, మేక సంతోష్‌రెడ్డి, నూతక్కి నర్సింహారావు, కన్నేటి కోటయ్య, విజయరెడ్డి, మల్లారెడ్డి, ఎల్లారావు గౌడ్, కొణతం లక్ష్మీనారాయణగుప్తా, జంగిలి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కూసుమంచి/రఘునాథపాలెం/నేలకొండపల్లి: ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించి గురువారం కూసుమంచి, రఘునాథపాలెం, నేలకొండపల్లి తహసీల్దార్లకు వేర్వేరుగా వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా కూసుమంచిలో జిల్లా నాయకుడు మండవ నర్సయ్య, రఘునాథపాలెంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి మారం నాగిరెడ్డి, నేలకొండపల్లిలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు మాట్లాడుతూ.. జీఓ నంబర్ 25ను సవరించాలని, 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను ఉపసంహరించుకోవాలని, రిటైర్డ్ ఉపాధ్యాయుల బెనిఫిట్స్, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు తేజావత్ భాస్కర్ నాయక్, సీహెచ్ సుభాషిణి, జర్పుల భద్రునాయక్, శ్రీకాకుళం సతీష్, వర్ల ప్రసాద్, రమేష్, ప్రతాప్, పండిట్, వీరు నాయక్, పద్మ, తొర్తి గురవయ్య, జ్యోతి, రామారావు, గోవిందరావు, కరుణశ్రీ, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

స్టాక్ బోర్డులు లేకుంటే చర్యలు



తిరుమలాయపాలెం: ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏఓ సీతారాంరెడ్డి

నేలకొండపల్లి/తిరుమలాయపాలెం: ఎరువుల దుకాణాల వద్ద స్టాక్ వివరాలు, ధరల బోర్డులను ఏర్పాటు చేయకుంటే చర్యలు తీసుకుంటామని ఏఓలు ఎం.రాధ, సీతారాంరెడ్డి అన్నారు. గురువారం నేలకొండపల్లి మండలంలో ఫెర్టిలైజర్ల దుకాణాలను తనిఖీ చేశాక చెన్నారం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో వెదజల్లే పద్ధతిలో వేసిన పంటలను పరిశీలించిన సందర్భంగా రాధ, తిరుమలాయపాలెం మండలంలో దుకాణాలను తనిఖీ చేసిన సందర్భంగా సీతారాంరెడ్డి మాట్లాడారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు రశీదు ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. నానో యూరియా ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు అరవింద్, దుర్గాభవాని, సాధన, ప్రదీప్, డీలర్లు గెల్లా వెంకటేశ్వరరావు, కిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కార్మికులు

ఖమ్మంవైద్యవిభాగం: కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలనే డిమాండ్‌తో ఈ నెల 31న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శనకు సంబంధించి గురువారం టీయూసీఐ ముద్రించిన కరపత్రాలను పెద్దాస్పత్రిలో కార్మికులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు అంబేద్కర్, జగదీష్, అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల తర్వాత కార్మిక శాఖ మంత్రిని నియమించినా.. కనీసం ఫ్యాక్టరీలు, షాపుల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్యను పర్యవేక్షణ చేసే పరిస్థితి లేదన్నారు. మూడు నెలల నుంచి జీతాలు రాక పెద్దాస్పత్రి కార్మికులు ఇబ్బంది పడుతున్నా.. ఏఅధికారి స్పందించడంలేదన్నారు. కార్మికుల సమస్యలపై 31న ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుంచి జెడ్పీసెంటర్ వరకు జరిగే ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ నాయకులు చలపతి, శ్రీను, వెంకన్న, మహేష్, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చేపల షికారు..!





సదాశివాపురం వద్ద చేపలు పడుతున్న స్థానికులు, సిద్ధంగా ఉన్న చేపలు



చేపల మూటలతో వెళ్తున్న మత్స్యకారులు

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా చెరువులు, కుంటలు నిండి అలుపు పోస్తున్నాయి. ఈనేపథ్యాన మండలంలోని చెరువుమాధారం చెరువు కూడా నిండి వరద పారడంతో నాచేపల్లి, సదాశివాపురం, కొత్తకొత్తూరు, నేలకొండపల్లి గ్రామాల్లో వాగుల వద్ద జాలర్లు చేపల వేట సాగించారు. సూర్యాపేట జిల్లాలోని పలు గ్రామాలతో పాటు నేలకొండపల్లి, కూసుమంచి, ముదిగొండ మండలాలకు చెందిన స్థానికులు వేట సాగించారు. చేప రూ.100 చొప్పున దాదాపు 2 టన్నుల చేపల వరకు విక్రయాలు జరిపారు. చేపల కొనుగోలు కోసం జనం బారులుదీరడంతో సందడిగా మారింది.

– నేలకొండపల్లి